RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

Published at Karimnagar circulated in : Telangana

సంచిక : 354 సంపుటి : 02 శుక్రవారం 14-11-2025 పేజీలు -8 వెల: రూ. 05.00



## నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు
- ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా
- మరోమారు నితీశ్ సిఎం అయ్యేనా

**పాట్నా, -నవంబర్ 13 అక్షర వేదం**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్

-మిగతా 3 లో





## పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

### ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ

- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,-నవంబర్ 13 అక్షర వేదం**

హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు.

-మిగతా 2లో



## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం

**న్యూఢిల్లీ, -నవంబర్ 13 అక్షర వేదం**

తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్‌ద్దారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు

-మిగతా 2 లో




## 32 కార్లతో భారీ కుట్ర

- 32 కార్లతో వరుస పేలుళ్ల కోసంరెడీ అయిన ముష్కరులు
- ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు
- డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది.

-మిగతా 3 లో




## భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం..

- రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధం
- ఢిల్లీలో పేలుడు వేళ పాక్ మంత్రి సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ,**

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశం రెండు దేశాలతో యుద్ధానికి సిద్ధంగా ఉందంటూ ప్రకటించారు. తూర్పు సరిహద్దులోని భారత్ , పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో .. రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామంటూ ప్రకటించారు.ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. తూర్పు (భారతదేశం), పశ్చిమ సరిహద్దు (అఫ్ఘానిస్థాన్) దేశాలను రెండింటినీ ఎదుర్కోవడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాం. ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పేలుడు ఘటన వేళ ఖవాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా,పాక్‌లో రెండు రోజుల క్రితం ఆత్మాహుతి దాడి ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌లోని ఓ కోర్టు ఆవరణలో కారులో బాంబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా..

-మిగతా 2 లో



## అమెరికాలో ముగిసిన షట్‌డౌన్..

- ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం

**న్యూఢిల్లీ,**

అగ్రరాజ్యం అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ కు తెరపడింది. అమెరికా చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్‌కు ముగింపు పలికేందుకు ప్రభుత్వ ఫండింగ్ బిల్లు కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి సంతకం చేశారు. అంతకు ముందు రిపబ్లికన్ నేతృత్వంలోని ప్రతినిధుల సభలో 222-209 తేడాతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే బిల్లుపై అధ్యక్షుడు సంతకం చేశారు. దీంతో 43 రోజుల పాటూ సుదీర్ఘంగా సాగిన ప్రభుత్వ షట్‌డౌన్‌కు ముగింపు పడినట్లైంది. మూడు రోజుల క్రితమే ఈ బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే.సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించింది. అమెరికా కాలమానం ప్రకారం సెప్టెంబర్ 30, అర్ధరాత్రి (11:59 నిమిషాలు) వరకు ఆ బిల్లు క్లియరెన్స్ కోసం

-మిగతా 2 లో


## నేడే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు

### 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి

- జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం
- 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి

కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బంది

| జూబ్లీహిల్స్ బైపోల్–2025 | |
|---|---|
| మొత్తం ఓట్లు | 4,01,365 |
| పోలైన ఓట్లు | 1,94,621 |
| అభ్యర్థుల సంఖ్య | 58 |





2 లో



## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

- కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం

**హైదరాబాద్,- నవంబర్ 13 అక్షర వేదం**

ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

-మిగతా 2లో



## సీఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

- 14,15 తేదీల్లో రెండ్రోజుల పాటు సదస్సు
- తైవాన్ కంపెనీలతో రెండు కీలక ఒప్పందాలు
- ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు వెల్లడి

**విశాఖపట్నం,- నవంబర్ 13 అక్షర వేదం**

విశాఖలో రెండురోజుల పాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సముద్రతీర నగరం విశాఖపట్టణం అందంగా ముస్తాబయ్యింది. 14,15 తేదీల్లో సిఐఐ సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.

-మిగతా 2లో

-మిగతా 3 లో

## నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

(మొదటి తరువాయి)

కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాం÷-రగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు. తమ కూటమి మంచి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీ(యూ), బీజేపీతో సహా ఎన్డీయే (ఔఆం) కూటమిలోని ఐదు పార్టీలు బరిలో నిలిచాయి. జేడీ(యూ), బీజేపీలు 101 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇక ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్ఎల్) లిబరేషన్, ఇతర లెఫ్ట్ పార్టీలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు మహాగఠ్‌బంధన్‌గా (మహాకూటమి) ఏర్పడి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి.

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

(మొదటి తరువాయి)

ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

### భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం..

(మొదటి తరువాయి)

36 మంది గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి బాంబు దాడికి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ బాధ్యత వహించింది. అయితే, ఈ దాడి విషయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. భారత్‌ను దోషిగా చూపే ప్రయత్నం చేశారు. ఈ దాడి వెనుక న్యూఢిల్లీ మద్దతు గ్రూపుల ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు

## అమెరికాలో ముగిసిన షట్‌డౌన్..

(మొదటి తరువాయి)

ఎదురుచూశారు. కానీ డెమోక్రాట్లు తగ్గకపోవడంతో.. ట్రంప్ సర్కారు షట్‌డౌన్ ప్రకటించింది. సేనేట్‌లో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా.. బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. ఫండింగ్ బిల్లు సేనేట్‌లో పాస్ కాకపోవడం వల్ల నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌజ్ పేర్కొన్నది. దాదాపు 43 రోజుల పాటూ షట్‌డౌన్ కొనసాగింది. అమెరికా చరిత్రలో అత్యధిక కాలం కొనసాగిన 'షట్‌డౌన్'గా రికార్డు సృష్టించింది. ఈ షట్‌డౌన్ కారణంగా భారీగా నష్టం వాటిల్లింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం ముఖ్యంగా విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్‌ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజరు కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలు ఆలస్యంగా అయ్యాయి. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ప్రభుత్వం విమాన సేవల్లో కోతను కూడా విధించింది

### ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

(మొదటి తరువాయి)

చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు.

# 32 కార్లతో భారీ కుట్ర

(మొదటి తరువాయి)

ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్-ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది. మరోవైపు ఈ 32 కార్ల ద్వారా నాలుగు వేర్వేరు



లొకేషన్లలో దాడులకు వినియోగించాలని మొత్తం ఎనిమిది మంది అనుమానిత ఉగ్రవాదులు ప్రణాళిక వేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల కోసం అవసరం అయ్యే పేలుడు పదార్థాల కొనుగోలుకు వైట్‌కాలర్ డాక్టర్లు నిధులు సమకూర్చారని పేర్కొన్నారు. నిందితులు సుమారు రూ. 26 లక్షల నిధిని సేకరించినట్లు సమాచారం. ఈ నిధులను పోగు చేసిన అనుమానితుల్లో డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఉన్నారని అధికారులు గుర్తించారు. ఈ నిధులను ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేందుకు ప్రధానంగా డాక్టర్ ఉమర్ నబీ ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఉన్నత విద్యావంతులు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఉగ్ర కుట్రలో భాగం కావడాన్ని కేంద్ర ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

తరువాయి)

ఢిల్లీలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

## నేడే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు

**10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి**

**కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బంది**

**జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి**

**కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు**

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి**

| జూబ్లీహిల్స్ బైపోల్-2025 | |
|---|---|
| మొత్తం ఓట్లు | 4,01,365 |
| పోలైన ఓట్లు | 1,94,621 |
| అభ్యర్థుల సంఖ్య | 58 |

హైదరాబాద్,

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## సీఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

(మొదటి తరువాయి)

సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రామికవృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్‌ఏ, క్రియేటివ్ సెన్సోర్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫ్రికర్సర్ ఫ్రి సింగిల్ క్రిస్టర్ క్యాతోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూలులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయన్నారు. ఈ అవగాహన ఒప్పందాలు స్వర్ణాంధ్రా విజన్ 2047 సాధించడంలో కీలక భూమిక పోషిస్తాయని... వికాసిత్ భారత్ వైపు నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూలంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖకు వచ్చిన తైవాన్ బృందం సీఎంతో భేటీ అయింది. తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని బృందం చంద్రబాబును కలిసింది. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని తైవాన్ బృందానికి సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు.

# బాల్యం బలహీన పడుతోంది

## (బాలల దినోత్సవం 14 నవంబర్ సందర్భంగా)






వ్యాస కర్త : ప్రతాపగిరి శ్రీనివాసు, హనుమకొండ, 7993103924

భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న, భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు ముఖ్యమైనది ఎందుకంటే ఇది పిల్లల సంక్షేమం, విద్య మరియు వారి సమగ్ర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పిల్లల సామర్థ్యాన్ని మరియు అమాయకత్వాన్ని గుర్తించి, వారు ఎదగడానికి మరియు అభివృద్ధి చెందడానికి వీలు కల్పించే పోషణ వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయడానికి ఇది ఒక రోజు.బాలల బాల్యం బలహీన పడుతూ అందమైన బాలల బాల్యం ఆగమౌతుంది.

తోటలో మొక్క వోలె ఎదగాల్సిన పసి బాల్యం ఎండూటాకు వోలె నేల రాలు తుంది. పిల్లలు సెల్ఫోన్ చూడడం, వీడియోస్ చూడడం, వల్ల కంటి చూపు తగ్గుదలకు గురి అవుతున్నారు.

**నేడు బాలలు బాల్యం చవి చూస్తున్న సమస్యలు:**

1. మానసిక ఆరోగ్యం: విద్యా ఒత్తిడి, సోషల్ మీడియా మరియు సామాజిక అంచనాల కారణంగా పిల్లలలో ఆందోళన, నిరాశ మరియు ఒత్తిడి ఎక్కువగా కనిపిస్తున్నాయి.
2. బెదిరింపు: సైబర్ బెదిరింపు, శారీరక బెదిరింపు మరియు సామాజిక బహిష్కరణ తీవ్రమైన భావోద్వేగ మరియు మానసిక ప్రభావాలను కలిగిస్తాయి.
3. డిజిటల్ భద్రత: వేటగాళ్ళు, సైబర్ బెదిరింపు మరియు అనుచిత కంటెంట్‌కు గురికావడం వంటి ఆన్‌లైన్ ప్రమాదాలు ప్రధాన ఆందోళనలు.
4. విద్యా అసమానత: నాణ్యమైన విద్య, వనరులు మరియు అవకాశాలను పొందడంలో అసమానతలు వారి భవిష్యత్తు అవకాశాలను ప్రభావితం చేస్తాయి.
5. పర్యావరణ ఆందోళనలు: వాతావరణ మార్పు వలన జల, నేల,వాయు, శబ్దం, కాలుష్యం మరియు స్థిరత్వ సమస్యలు వారి శారీరక మరియు మానసిక శ్రేయస్సును ప్రభావితం చేస్తున్నాయి.
6. సోషల్ మీడియా ప్రభావం: అవాస్తవిక అంచనాలు, తోటివారి ఒత్తిడి అధికంగా ఉంటుంది.
7. శరీర ఇమేజ్ సమస్యలు: సామాజిక సౌందర్య ప్రమాణాలు, సోషల్ మీడియా పోలికలు మరియు స్వీయ-అంగీకార పోరాటాలు సర్వసాధారణంగా ఉంటున్నాయి.
8. పేదరికం మరియు అసమానత: ఆహారం, ఆశ్రయం మరియు ఆరోగ్య సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాలకు దీర్ఘకాలిక ప్రభావాలను కలిగిస్తున్నాయి.
9. అభ్యాస ఇబ్బందులు: నిర్ధారణ చేయబడని లేదా మద్దతు లేని అభ్యాస వైకల్యాలు విద్యా పురోగతి మరియు ఆత్మగౌరవానికి ఆటంకం కలిగిస్తున్నాయి.
10. సామాజిక నైపుణ్యాలు మరియు సంబంధాలు: ఆరోగ్యకరమైన సంబంధాలను నిర్మించడం మరియు నిర్వహించడం, సానుభూతి మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు చాలా అవసరం.

ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రతి బిడ్డ అనుభవం ప్రత్యేకమైనది మరియు అందరికీ సరిపోయే పరిష్కారం లేదు.

అది చాలా కష్టమైన విషయం. ఈ రోజుల్లో పిల్లలు ఎదుర్కొనే కొన్ని సాధారణ మానసిక సమస్యలలో ఆందోళన, నిరాశ, ఆత్మగౌరవ సమస్యలు మరియు గాయం ఉన్నాయి. వారు ఆన్‌లైన్‌లో చాలా పరిణతి చెందిన థీమ్‌లకు కూడా వ్యసన పరులౌ తున్నారు, ఇది చాలా బాధాకరం.

**భారతదేశం:**

- భారతదేశంలో ప్రస్తుత పిల్లల జనాభా సుమారు 358 మిలియన్లు, ఇది మొత్తం జనాభాలో దాదాపు 25.06%.
- 2050 నాటికి, భారతదేశంలో దాదాపు 350 మిలియన్ల మంది పిల్లలు ఉంటారని అంచనా, ఇది ప్రపంచ పిల్లల జనాభాలో 15%.

**ప్రపంచవ్యాప్తంగా:**

- ప్రపంచంలో 0-14 సంవత్సరాల వయస్సు గల సుమారు 2 బిలియన్ల పిల్లలు ఉన్నారు.
- ఈ సంఖ్య 2050లో గరిష్టంగా 2.06 బిలియన్లకు చేరుకుంటుందని మరియు తరువాత 2100 నాటికి 1.9 బిలియన్లకు తగ్గుతుందని అంచనా.

నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు అన్నది చిరకాలం నిలబడాలంటే..

పిల్లలపై మానసిక ఒత్తిడి తగ్గించబడాలి. పర్యావరణ కాలుష్య రహిత సమాజం ఏర్పరచబడాలి. సమానమైన విద్య అవకాశాలు విద్యార్థులందరికీ అందించబడాలి. పేదరిక నిర్మూలన గావించబడాలి. సోషల్ మీడియాలో దుష్ప్రభావం తగ్గించబడాలి. సామాజిక, అభ్యసన ఇబ్బందులు తొలగించబడాలి.

పిల్లలపై ఎలాంటి దుష్ప్రభావాలు పడనీయని మంచి సమాజాన్ని నేటి ప్రభుత్వాలు మేధాయి వర్గం నెలకొల్ ఇచ్చినప్పుడే మంచి పిల్లలు తయారయి భవిష్య సమాధాన సమాజానికి పునాదులు వేసే పిల్లలు తయారవుతారని, వారి బాల్యం బలపడుతుందని, బంగారుమయం అవుతుందని చెప్పక తప్పదు. బంగారు మయమైన పిల్లల భవిష్యత్తుకు దారులు పడతాయని ఆశిద్దాం.


# ఎం పి యు పి యస్ పంగిడిపల్లిలో హె పి సి యల్ఎల్ పి జి క్వాలిటీ పై అవగాహన




(అక్షర వేదం ప్రతినిధి, కమలాపూర్)
నేడు ఎం పి యు పి యస్ పంగిడిపల్లిలో హె పి సి యల్, పంగిడి పల్లి రోడ్, కమలాపూర్ గ్యాస్ సేఫ్టీ వారి చే గ్యాస్ సిలండర్ సేఫ్టీ గా వాడకం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వరల్డ్ క్వాలిటీ వీక్ పురస్కరించుకుని ఈ సందర్భంగా గ్యాస్ సేఫ్టీ ఆఫిసర్ గణేష్, గ్యాస్ ఆపరేషన్ కం సేఫ్టీ ఆఫిసర్ ప్రదీప్ మాట్లాడుతూ గ్యాస్ సిలండర్ డి -2025 ఆపైన ఎ బి సి డి 2026 అని వ్రాయబడి వున్న సిలిండర్లను మాత్రమే వాడాలని, గ్యాస్ లీక్ అయినప్పుడు, గ్యాస్ సిలిండర్ నుండి మంట వచ్చి నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గూర్చి వివరించి, వారు విద్యార్థులను ఆ అంశంపై ప్రశ్నలు అడిగి జవాబులు చెప్పిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఉపాధ్యాయ బృందం చే అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాసు మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 14, 2025 వరకు జరుపుకునే వరల్డ్ క్వాలిటీ వీక్ సందర్భంగా ఉత్పత్తులు, సేవలు మరియు ప్రక్రియలలో నాణ్యత యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఒక అంతర్జాతీయ కార్యక్రమంఅన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలో

- నాణ్యత అవగాహనను ప్రోత్సహించడం: నాణ్యత నిర్వహణ యొక్క ప్రయోజనాలు ప్రజలకు తెలియజేస్తారన్నారు.
- నాణ్యత నిపుణులను గుర్తించడం: వివిధ పరిశ్రమలలో శ్రేష్ఠతను నడిపించడంలో నాణ్యమైన నిపుణుల సహకారాన్ని మరియు వారి పాత్రను గౌరవించడం.ఉత్తమ పద్ధతులను పంచుకోవడం నాణ్యత నిర్వహణకు జ్ఞానం, అనుభవాలు మరియు వినూత్న విధానాలను పంచుకోవడానికి నాణ్యమైన నిపుణులకు వేదికను అందించడం.వ్యాపార పనితీరును మెరుగుపరచడం, సంస్థలు వారి మొత్తం పనితీరు మరియు పోటీతత్వాన్ని మెరుగుపరచడానికి ISO 9001 వంటి నాణ్యత నిర్వహణ వ్యవస్థలను స్వీకరించడానికి ప్రోత్సహించడం. నాణ్యత శిక్షణా సెషన్‌లు నిర్వహించడం,అవార్డులు మరియు గుర్తింపులు ఇవ్వడం,నాణ్యత మెరుగుదల చొరవలు ఉత్పత్తులు, సేవలు లేదా ప్రక్రియలలో నాణ్యతను మెరుగుపరచడానికి చొరవలను ప్రారంభించడం లేదా ప్రోత్సహించడం లాంటి పై అవగతం చేయడం జరుగుతుందని పాట శాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాసన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, కురిమిళ్ల సారయ్య, ఉపాధ్యాయులు అలిగిరెడ్డి రాజేందర్ రెడ్డి, కత్తి రజని, వేశాల వెంకట్ రాజం, కందికొండ శంకర్, డాక్టర్ మాలోత్ అఖిల్ సాయి, శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ గుబిరె రజిత, మధ్యాహ్న భోజనం సి సి వర్కర్లుగుబిరె విజయ, రమ తదితరులు పాల్గొన్నారు.

# మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహసంగా ఫ్రెషర్స్ డే



అక్షర వేదం: నవంబర్ 13, రామగిరి
మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రాత్రి ఫ్రెషర్స్ డేను అట్టహసంగా నిర్వహించారు.ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషో ఝూ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్యం,గంజాయి, డ్రగ్స్ వంటి దురాలవాట్లకు విద్యార్థులు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ పెట్టి మంచి ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ప్రసంగించారు.కార్యక్రమంలో జెఎన్టియుహెచ్ డైరెక్టర్ కామక్షి ప్రసాద్,పెద్దపల్లి డిసిపి కరుణాకర్,గోదావరిఖని ఏసిపి మడత రమేష్,వైస్ ప్రిన్స్ పాల్ ఎం. ఉదయ్ కుమార్ ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. మంథని సీఐ రాజు, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంపై 'టీజిన్ లిమిటెడ్-బయోవరం' సంస్థల సంతకాలు



హైదరాబాద్, నవంబర్ 13 (అక్షర వేదం) :
హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన బయోవరం (యూ.ఆర్.అడ్వాన్స్‌డ్ థెరప్యూటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్-యూఆర్ఏటీ), జపాన్‌కు చెందిన టీజిన్ లిమిటెడ్ సంస్థలు తమ వ్యూహాత్మక వ్యాపార భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేసినట్లు టీజిన్ లిమిటెడ్‌లో రీజెనరేటివ్ మెడిసిన్, ఇంప్లాంటబుల్ మెడికల్ డివైసెస్ డివిజన్ మిషన్ ఎగ్జిక్యూటివ్, జీఎం.డా.టకాయుకి నకానో, బయోవరం వ్యవస్థాపకుడు, సీఈఓ జగన్మోహన్ రెడ్డి గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రకారం, టీజిన్ గ్రూప్ తయారుచేసే ఇంప్లాంటబుల్ మెడికల్ డివైసెస్, పునరుత్పత్తి వైద్యం ఉత్పత్తుల వినియోగాన్ని భారత దేశంలో విస్తరించడం, అలాగే బయోవరం ఉత్పత్తులను జపాన్ మార్కెట్‌లో ప్రవేశపెట్టడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా రెండు దేశాల్లో అత్యాధునిక వైద్య పరిష్కారాలను అందించేందుకు తమ సాంకేతిక సామర్థ్యాలను వినియోగించ నున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్ లో ప్రతిష్టాత్మక ఆసియా తలసేమియా కాంక్లేవ్-26

**-మిషన్ తలసేమియా-ఫ్రీ ఇండియా-35 థీమ్ తో రెండు రోజుల కాంక్లేవ్**




హైదరాబాద్, నవంబర్ 13 (అక్షర వేదం) :
ఆసియా తలసేమియా కాన్ క్లేవ్(ఎటిసి) 2026ను హైదరా బాద్‌లోని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ(టిఎస్ సిఎస్) ఆధ్వర్యంలో 'మిషన్ తలసేమియా-ఫ్రీ ఇండియా-2035' అనే థీమ్‌తో నిర్వహించనున్నట్లు టిఎస్ సిఎస్ అధ్యక్షుడు డా.చంద్రకాంత్ అగర్వాల్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం 2026 జనవరి 10, 11 తేదీల్లో సైప్రస్‌లోని తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్), ఇండియన్ సబ్-కాంటినెంట్ నెట్‌వర్క్ ఫర్ హిమోగ్లోబిన్ డిజార్డర్స్(ఐఎస్ఎన్ డిహెచ్) సహకారంతో హైదరాబాద్‌లోని టిఎస్ సిఎస్ మణి రామ్ రతన్ రతి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డా.ఎస్.సంగీత సత్యనారాయణ(ఐఎఎస్), గౌరవ అతిథిగా సైప్రస్‌లోని తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఆంద్రౌల్లా ఎలెఫ్థేరియో హాజరవుతారని తెలిపారు. ఈ అంతర్జాతీయ కాంక్లేవ్ లో వివిధ దేశాలకు చెందిన నిపుణులు, వైద్యులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- జాతీయ రహదారుల పెండింగ్ పరిహారం చెల్లించాలి**



అక్షర వేదం:నవంబర్ 13,రామగిరి
గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,బుధవారం పేట,రామయ్య పల్లి, ఆదివారం పేట గ్రామాలలో సింగరేణి సంస్థ అవసరమైన భూ సేకరణ సంబంధించి వివరాలు అందించారని,ఎస్.డి.సి,ఎంపిడిఓ,తహసిల్దార్, సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో పని చేస్తూ సజావుగా భూ సేకరణ జరిగే విధంగా చూడాలని అన్నారు.రామగిరి మండలంలో జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్ పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,రామగిరి తహసిల్దార్ సుమన్,ఎంపిడిఓ,ఎంపిఓ,సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తతో మధుమేహ వ్యాధిపై పూర్తి అదుపు

**-నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ వైద్యుల అవగాహన**




**హైదరాబాద్, నవంబర్ 13 (అక్షర వేదం) :** సందర్భంగా గుండె, మూత్రపిండాలు, కళ్లు, నరాలు, పాదాలు వంటి అవయవాలను మధుమేహం మెల్లగా దెబ్బతీస్తుందని కేర్ హాస్పిటల్స్ డాక్టర్లు హెచ్చరించారు. నేడు(నవంబర్ 14) ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గురువారం నాంపల్లిలోని కేర్ హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్, జనరల్ మెడిసిన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎం.ఎ. ముక్సిత్ క్వాద్రి, కేర్ హాస్పిటల్స్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ, వాస్కులర్ ఐఆర్, పాడియాట్రిక్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్, హెచ్ఓడి డాక్టర్ పి.సి.గుప్తా మాట్లాడుతూ మధుమేహం వల్ల కలిగే సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, వాటిని ముందుగానే గుర్తించడం ఎంతో అవసరం అన్నారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ థీమ్ 'జీవిత దశలలో మధుమేహం', మధుమేహ నియంత్రణ అనేది ఒకసారి చేసే పని కాదన్నారు. అది జీవితాంతం క్రమం తప్పని సంరక్షణ అని, క్రమశిక్షణతో సాగించే ప్రయాణం అన్నారు. ప్రపంచంలో ప్రతి 30 సెకన్లకోసారి డయాబెటిస్ కారణంగా ఒకరి కాలు కోల్పోతున్నారని తెలిపారు. కేర్ హాస్పిటల్స్‌లో ప్రత్యేకమైన మల్టీడిసిప్లినరీ డయాబెటిక్ ఫుట్ క్లినిక్ ఏర్పాటు చేసి, మధుమేహ పాద సమస్యల చికిత్సకు సమగ్ర సంరక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేర్ హాస్పిటల్స్ మానసిక కౌన్సెలింగ్ సేవలను అందిస్తోందని తెలిపారు. అలాగే ఎండోక్రినాలజీ, వాస్కులర్ కేర్, ఆప్తాల్మాలజీ, నెఫ్రాలజీ, న్యూట్రిషన్ సేవలను ఒకే చోట సమగ్రంగా అందిస్తోందని తెలిపారు.

# వందేమాతర గీతానికి 150 వసంతాలు పూర్తి

**- ఈ సందర్భంగా సెజ్ పాఠశాల విద్యార్థుల ర్యాలీ..**
**ముఖ్యఅతిథిగా మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి..**





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/ మేడిపల్లి: నవంబర్ 13,** మేడిపల్లి మండలం పిర్జాదిగూడలో వందేమాతర గీతానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా సేజ్ పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిఐ గోవిందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ గోవిందరెడ్డి వందేమాతర గీతం చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేజ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ సీతమహా లక్ష్మి, ప్రిన్సిపాల్ చైత్ర రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు మేడిపల్లి ఎస్సై కృష్ణయ్య, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త తో ప్రాసెసింగ్ చేసే యంత్రాల పరిశీలన

**-కొత్త కమీషనర్లకు ఒక్కరోజు శిక్షణ**
**-శిక్షణ కార్యక్రమం తమకెంతో అనుభూతినిచ్చింది నూతన కమిషనర్లు**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,నవంబర్ 13,** పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో గ్రూప్ -1, గ్రూప్-2 ద్వారా కొత్తగా నియమితులైన కమిషనర్లకు గురువారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ టిఎస్విఎన్ త్రిలేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్,సీతాకోక చిలుకల పార్క్,నగరపాలక సంస్థలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు. సమీకృత వ్యర్థాల నిర్వహణ పార్కులో తడి పొడి చెత్త తో ప్రాసెసింగ్ చేసే యంత్రాలను పరిశీలించారు. బ్రికెట్స్ తయారీ,కంపోస్టు తయారీ,పొడి చెత్తతో పునఃచక్రియం జరిగే విధానంపై ఆరా తీశారు. ఎఫ్ఎస్టిపి పనితీరును అక్కడ జరిగే ప్రాసెసింగ్ విధానంను అడిగి తెలుసుకున్నారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం తమకెంతో సంతృప్తినిచ్చినట్లు పలువురు కమిషనర్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఘన వ్యర్థాల నిర్వహణ నిపుణులు వెంకటేశం,ఐ టి సి నుండి ఉమాకాంత్, సుధా, నగరపాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, డి ఈ సాయినాథ్ గౌడ్,మేనేజర్ క్రాంతి కుమార్,ఆర్వో కిషోర్ కుమార్, టి పి ఎస్ ప్రశాంతి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జే ఎ ఓ సుమలత,కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి రైతులను ఆదుకోవడం నేర్చుకో

**– బిఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్ రెడ్డి**



**బచ్చన్నపేట నవంబర్ 13(అక్షరవేదం)** కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడం నేర్చుకొవాలని,బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన బచ్చన్నపేట లో మాట్లాడుతూ. గత నెల చివరి నుండి ఈ నెల మొదలుకొని రెండు తుఫానుల వల్ల జనగాం నియోజకవర్గంలో రైతులకు చాలా వరకు నష్టం వాటిల్లి దిగాలుగా ఉంటే వాళ్ల వద్దకు వెళ్లి పరామర్శించకుండా అంతేకాకుండా ప్రభుత్వ నుండి రైతులకు ఆర్థిక సాయం అందే విధంగా చూడాల్సిన అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ లీడర్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నిన్న తన పుట్టినరోజు సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జనగామ నియోజకవర్గంలో తుఫాను వలన నష్టపోయిన రైతులు కనబడడం లేదా వారిని ఆదుకోవాలని అనే సోయి కూడా లేదా అని ఎద్దేవ చేశారు. నీ పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటం చేయడం దేనికని అదే ఆర్భాటం రైతులను ఆదుకోవడంలో చూపించు అని అన్నారు.జనగామ నియోజవర్గంలో ఏ రైతును ఆదుకున్న దాఖలాలు ఉన్నాయా అని అన్నారు. కొనుగోలు కేంద్రలలో అకాల వర్షాల వలన వరి దాన్యం తడిచి కన్నీటి పర్వం అయితే కనీసం రైతుల కన్నీటిని తుడవడాని వెళ్ళి పరామర్శించి ప్రభుత్వం నుండి అనుకోవాలని చెప్పావ ఇంతవరకు.మీ పుట్టిన రోజు సంబరాలు ఎందుకు. కొమ్మురి ప్రశాంత్ రెడ్డి మీరు రైతు పక్షపాతి కాదు...తాగుగుబోతుల పక్షపాతి.పుట్టిన రోజు పేరుతో తాగుబోతులను తయారు చేస్తున్నారన్నారు.

# సమస్యలపై పోరాడే చరిత్ర ఒక ఏఐటియుసికే ఉంది: సీతారామయ్య


**- కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.**




**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్13** సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికుల కు ఇచ్చిన హామీల అమలు కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి లో గత కొన్ని సంవత్సరాలుగా స్ట్రక్చర్ సమావేశాలు జరుగక కార్మికుల సమస్యలు పరిష్కారం కాక పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ఏఐటియుసి యాజమాన్యం తో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించి కొన్ని సమస్యల్ని పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం అమలు కోసం యాజమాన్యం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీ లో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి అమలు చేసేందుకు యాజమాన్యం ఇటివలే జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో అంగీకరించిందని సీతారామయ్య తెలిపారు. అదేవిధంగా సింగరేణి లో మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్, సూపర్ వైజర్ లను సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా నిలిచి పోయిన మెడికల్ బోర్డు ను నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సింగరేణి లో గత కొన్ని నెలలుగా మెడికల్ ఫిట్ ఐన కార్మికుల పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదని వారికి ఈ నెల 16న కొత్తగూడెంలో ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని అన్నారు. ఇటివలే క్రమ శిక్షణ చర్యల కింద యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల సర్క్యులర్ ను అమలు చేయడం లో కార్మికుల పై ఒత్తిడి చేయమని యాజమాన్యం అంగీకరించిందన్నారు. డిస్మిస్ ఐన కార్మికులకు ఒక సారి అవకాశం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. సీనియర్ మైనింగ్ స్టాఫ్ కు ఏ గ్రేడ్ లో ఉన్న వారికి ఎగ్జిక్యూటివ్ లు గా ఈ1 గ్రేడ్ ప్రమోషన్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం నిర్వహించే స్ట్రక్చర్ సమావేశాల్లో ఒక పద్ధతి ప్రకారం గా మాట్లాడడం జరుగుతుందని, ఒకే సారి అన్ని సమస్యలు పరిష్కారం కావని, ప్రతి సారి జరిగె స్ట్రక్చర్ సమావేశాల్లో పది డిమాండ్ లు పెడితే మూడు నాలుగు డిమాండ్లను యాజమాన్యం ఒప్పుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో కృషి చేస్తున్నప్పటికీ ని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి సంఘాల మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏ రాజు, దాసరి శ్రీనివాస్, ఎం ఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఆర్టీసీ డిపో యాజమాన్యం సురక్షిత ప్రయాణం చూడండి

**ఇలాంటి బాధ్యత లేని ప్రభుత్వ ఆర్టీసీ దృశ్చర్యల వల్ల ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే మంథని ఆర్టీసీ సిబ్బంది ప్రభుత్వం బాధ్యత వహించాలి**



**అక్షర వేదం/మంథని,నవంబర్13:** మంథని డిపో నుండి ఆర్టీసీ బస్సు గురువారం రోజున రాత్రి చివరి తాడిచెర్ల బస్సు వెనకాల నిచ్చెన పై ఓ ప్రయాణికుడి ప్రయాణం కాసేపు ప్రజలను అయోమయానికి గురి చేసింది.మంథని బస్టాప్ లో బస్సు వెనకాల నిచ్చెన పై ఎక్కిన ప్రయాణికుడు చివరకు ప్రయాణికుల అరుపుల మధ్య మంథని బ్రిడ్జి దగ్గర ఆగిన బస్సు లో మెట్ల పై నిల్చోని ప్రయాణం కొనసాగించాడు.
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల టికెట్లు తీసుకొని బస్సు ఎక్కే పురుషులకు ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది.సరిపడా బస్సులు లేకనో ప్రయాణికుడి పంతమో తెల్వదు గానీ ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అన్నమాటను అబద్ధం చేయాలనో ఏమో కానీ ప్రయాణికుడు ఇలాంటి సాహసం చేశాడు.మంథని బస్సు డిపోలో బస్సుల కొరతను తీర్చడంలో ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజలు భావిస్తున్నారు.బస్సు వెనకాల ప్రయాణికుడు ఎక్కితే బస్సు ఎలా ముందుకు కదిలింది.ఇదేమి ప్రయాణం బాబోయ్ అంటూ ఆ ప్రయాణికుడిని పలకరిస్తూ మంథని నుండి తాడిచర్ల వైపు బస్సు వెనకాల ప్రయాణిస్తున్న వాహనదారులను అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఏర్పాటు చేసింది కానీ ఏలాంటి పరిమితి నియంత్రణ లేకుండా ఆర్టీసీ యాజమాన్యం మాత్రం ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తుంది.ఇలాంటి భద్రత లేని ప్రయాణాల వల్ల ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు అవుతారు.తెలంగాణ ప్రభుత్వం,ఆర్టీసీ యాజమాన్యం కారకులు అవుతారు.ఈ ప్రయాణాన్ని పలువురు ఆసక్తిగా తిలకిస్తూ మంథని ఆర్టీసీ డిపో బస్సు ఉచిత బస్సు ప్రయాణం మీద తీవ్ర విమర్శలు చేస్తున్నారు..

# మాల మహానాడు చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర వేదం/మహాముత్తారం,నవంబర్ 13:** మహాముత్తారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు బొబ్బిలి రాజు అధ్యర్యం లో. నవంబర్ 26 న డిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క చలో డిల్లి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన జాతీయ మాల మహానాడు మంథని నియోజక వర్గ ఇన్చార్జ్ కందుగుల రాజన్న మాట్లాడుతూ నవంబర్ 26 న రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల గురించి సభ యొక్క ఉద్దేశమును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అదేవిధంగా వర్గీకరణ సవరించాలని జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్ లో మాలలకు మాలోపు కులాలకు రెండు పాయింట్లు కేటాయించాలని దీనికి అన్ని పార్టీలు సహకరించాలని అదేవిధంగా ఏ రాజకీయ పార్టీ అయినా మాలలకు అన్యాయం చేసిన మాలను చిన్న ఆ పార్టీలకు అందరం కలిసి పార్టీలకతీతంగా బుద్ధి చెప్పడం జరుగుతుందని జాతీయ మాలమహానాడు మంథని నియోజకవర్గ కమిటీ తరఫున హెచ్చరించడం జరిగింది . ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాల అంబేద్కర్ అభిమానులు రాజ్యాంగ అభిమానులు రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందే ప్రతి కార్యకర్త పార్టీలకతీతంగా ఈ యొక్క చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు చకినాల ప్రశాంత్, జిల్లా నాయకులు పక్కల రాజబాపు, బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్, జంజర్ల తిరుపతి, పంతకాని లస్మయ్య, బొల్లెడ్ల వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంని ఆధ్యాత్మిక కేంద్రంగా నిర్మిస్తా: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- ఎవరెన్ని కుట్రలు చేసిన బురదజల్లే ప్రయత్నం చేసిన రామగుండం అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్13** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గురువారం గోదావరిఖనిలో మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కార్పొరేషన్ పరిధిలో వందల కోట్ల రూపాయలతో సుందరీకరణ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ స్కూలుకు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించామని, గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాలను సుందరీకరణతో కూడిన ప్రత్యేకత సంచరించుకునేలా నిర్మించబోతున్నామని తెలిపారు. గోదావరిఖని నగర అభివృద్ధి దిశగా ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. నూతనంగా నిర్మాణం అవుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పూర్తయిన తర్వాత ప్రజలకు వాణిజ్య సౌకర్యాలు మరింతగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అంతేకాకుండా, స్థానిక వ్యాపారులకు, చిన్న వ్యాపారస్తులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నగర ఆధునీకరణలో ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా విద్యా హబ్ గా టెంపుల్ సిటీ ఆధ్యాత్మిక కేంద్రంగా నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. నగర సుందరీకరణ లో భాగంగా డివైడర్ మధ్యలో ఉన్న గుళ్ళు, తొలగించడంలో అధికారులు కొంత అత్యుత్సాహం ప్రదర్శించారని ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కానీ నగర సుందరీకరణ అభివృద్ధిలో డివైడర్ మధ్యలో గల నిరుపయోగానికి గురవుతున్న గుళ్లను తొలగించాల్సిందేనని గ్రామ వీధి దేవతలుగా కొలిచే చోట తప్పనిసరిగా సొంత ఖర్చులతో అమ్మవార్ల ఆలయాలు నిర్మిస్తామని అన్నారు. రాముడు నడయాడిన రామగుండంలో అత్యంత ఎత్తుగల హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. తమపై ఎవరెన్ని ఆరోపణలు బురదల్లే కార్యక్రమాలు చేపట్టిన పట్టించుకునేది లేదని, నగర అభివృద్ధిలో ఏ ఒక్కరికి అన్యాయం జరగనీయమని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని, మా విజన్ రామగుండం నగర అభివృద్ధి మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బెల్ట్ షాపులు, పర్మిట్ రూముల పై చర్యలు తీసుకోండి..

**- ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ ఎస్ యువజన నాయకులు**




**అక్షర వేదం /గోదావరిఖని: నవంబర్ 13** గోదావరిఖని ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో నూతన వైన్ షాపులు ఏర్పాటు చేయడానికి టెండర్లు ఖరారు అయ్యాయి. డిసెంబర్ 1వ తేది నుంచి నూతన షాపులు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ప్రస్తుతం వైన్ షాపులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను భవిష్యత్లో ఎదురుకాకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని గురువారం బి ఆర్ ఎస్ యువజన సంఘం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఎక్సైజ్ అధికారులను కోరారు. ఎక్సైజ్ చట్టం 2012 రూల్ నెం.24, 25 ప్రకారం ప్రస్తుతం వైన్ షాపులకు అనుబంధం ఉన్న పర్మిట్ రూమ్ లను కొనసాగిస్తున్నారు. కానీ ఇవేవి నిబంధనల ప్రకారం కొనసాగడం లేదు. ఆహార పదార్థాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నా అన్నీ పర్మిట్ రూమ్లలో కిచెన్ నిర్వహిస్తున్నారు. అలాగే ఎక్సైజ్ శాఖ గోదావరిఖని సర్కిల్ పరిధిలో ఉన్న పట్టణాలు, గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎప్పుడు మద్యం కావాలన్నా మందు బాబులకు లభించే సౌకర్యవంతమైన వస్తువుగా మారిపోయింది. దీంతో పట్టణాల్లో, గ్రామాల్లో యువత అర్ధరాత్రి, తెల్లవారుజాము వరకు బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేస్తూ తాగుతూ రోడ్లపై చిందులు వేస్తున్నారు. దారిన వెళ్లే వారిపై అకారణంగా దాడులకు పాల్పడుతున్నారు. రోడ్లపై మద్యం సీసాలు పగుల గొడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నారు. యువత భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. ఇదంతా కేవలం బెల్ట్ షాపుల నిర్వహణతోనే కొనసాగుతున్నది. బెల్ట్ షాపుల కట్టడితో ఇలాంటి అరాచకాలు 90శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నది.ప్రస్తుత ఎక్సైజ్ కాలంలో కొనసాగుతూ ప్రజా జీవనానికి ఇబ్బందిగా మారిన వైన్స్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్లను నూతన షాపులలో రద్దు చేసి, బెల్ట్ షాపులను మూసివేసి యువత భవిష్యత్తు ను కాపాడగలరని బి ఆర్ ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో కోరుతున్నానము. ఈ కార్యక్రమంలో మడిశెట్టి రవి,ఎండి, అతారుద్దీన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్, యువరాజ్, గిరీష్, సచిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ ఆఫీసర్లకు ట్యాబ్ లు అందజేసిన కమిషనర్



**అక్షరవేదం /గోదావరిఖని:నవంబర్13** క్షేత్ర స్థాయిలో ప్రజలకు మున్సిపల్ సర్వీసులు అందించడంలో వార్డు అధికారులు కీలక పాత్రనిర్వహించాల్సి ఉన్నందున సాంకేతిక సహకారం కొరకు ట్యాబ్ లు అందజేసినట్లు అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వార్డు అధికారులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జియో టాగింగ్ చేయడం , సర్వేల వివరాలు ఆన్ లైన్ లోనమోదు చేయడం , యాప్ లో సమస్యల పరిశీలన , పరిష్కారం వంటి బహుళ సేవలకు ఈ ట్యాబ్ లు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు కూడా తమ సమస్యలను వార్డు అధికారులకు స్వయంగా లేదా ఫోన్ ద్వారా దృష్టికి తీసుకురావాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలో ఇచ్చిన నల్లా కనెక్షన్ వివరాలు ఫోటోలు , డాక్యుమెంట్ లు అమృతమ్ యాప్ లో నమోదు చేయడంపై వార్డు అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**అక్షర వేదం/మంథని,నవంబర్13:** మంథని పట్టణంలోని ఎస్ఎల్ గార్డెన్ లో గురువారం రోజున ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన మంథని రాజా పోచయ్య కుమార్తె సాయిజ్యోతి,తిరుపతి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల15,16న గోదావరిఖని(ఎన్ టి పి సి) కి,వస్తున్న నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన, జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ రాక

**- 17న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, బక్కి వెంకటయ్య రాక**



**అక్షర వేదం/మహాముత్తారం, నవంబర్ 13:** మహాముత్తారంలో పత్రికా విలేకరుల సమావేశంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పీక కిరణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి, ఈనెల,15 ,16వ తేదీల్లో, ఢిల్లీ నుండి నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్,కిషోర్ మక్వాన. ముగ్గురు సభ్యులు, వివిధ కార్యక్రమంలో పాల్గొన నిమిత్తం వస్తున్నారు.అదేవిధంగా ఈనెల17వ తేదీన పెద్దపల్లి జిల్లా పర్యటనకు . నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు మరో ముగ్గురు సభ్యులు ఎన్టిపిసి జ్యోతిభవన్లో 15,16, తేదీలలో.బస చేసే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు మరో ఐదుగురు సభ్యులు కూడా పెద్దపెల్లి జిల్లా పర్యటనకు వస్తున్నారు.17వ తేదీన మంథని గురుకుల సందర్శిస్తారు .అనంతరం రామగుండం మండలంలోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో లెదర్ ఇండస్ట్రీ స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు.ఈ యొక్క అవకాశాన్ని జిల్లాలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా దళితులు ఆదివాసులు గిరిజనలు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు. విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లింగమళ్ళ సడవలి రావ్, ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్, కార్యదర్శి రెవెల్లి లక్ష్మణ్,జనరల్ సెక్రటరీ వేల్పుల రావణ్ పాల్గొన్నారు.

# దస్తగిరి కుటుంబానికి అండగా ఉంటా:ఎమ్మెల్యే



**అక్షర వేదం/గోదావరిఖని: నవంబర్13** ఇటీవల మరణించిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ దస్తగిరి కుటుంబ సభ్యులను గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వారి నివాసంలో పరామర్శించారు. దస్తగిరి మరణం పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీసీల ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్న జోర్రిగల శ్రీనివాస్..



**హైదరాబాద్, నవంబర్ 13 (అక్షర వేదం) :** 42 శాతం రిజర్వేషన్లు సాధన కోసం జరిగే వివిధ రకాల పోరాటానికి రాష్ట్ర వ్యాప్తంగా బిసి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జరుగుతున్న ధర్మ పోరాట దీక్షలలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జోర్రిగల శ్రీనివాస్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.మురళి కృష్ణ, 30 బిసి సంఘాల నాయకులు, 130 కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తిని దారుణంగా కాల్చిన దుండగులు

**నవాబ్‌పేట్ పోలీసులు ముమ్మర దర్యాప్తు**



మిడ్జిల్,నవంబర్13 అక్షరవేదం
మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యన్మంగండ్ల గ్రామ శివారులో గుర్తు తెలియని సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి, అనంతరం శవాన్ని కాల్చివేసినట్లు సమాచారం అందింది. స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు, ఆ వ్యక్తి కుడి చేతి మణికట్టు వద్ద కషాయం రంగు దారం కట్టబడి ఉన్నట్లు గమనించారు. ఈ ఘటనపై నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేశారు. గుర్తు తెలియని ఆ శవానికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు లేదా ఆ వ్యక్తిని గుర్తించే వారు ఎవరికైనా తెలిసినట్లయితే, దయచేసి వెంటనే క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించగలరు, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ 8712659313, నవాబ్‌పేట్ ఎస్ఐ విక్రమ్, 8712659340 మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ప్రజలను సంఘటనకు సంబంధించిన ఏవైనా సమాచారం ఉన్నట్లయితే నిరభ్యంతరంగా అందించాలని కోరుతున్నారు. అదేవిధంగా, ఇటీవలి కాలంలో మిస్సింగ్ అయిన వ్యక్తుల కేసులకు సంబంధించిన సమాచారం ఉన్న వారు కూడా దయచేసి పోలీసులను సంప్రదించవలసిందిగా విక్రమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్
మహబూబ్‌నగర్ జిల్లా విజ్ఞప్తి చేస్తున్నారు.

## వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



హైదరాబాద్ ,నవంబర్13 అక్షరవేదం
నిజాం కాలేజీ గ్రౌండ్‌లో ఈరోజు వికలాంగుల రాజ్యాధికార ఫోరమ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశరాజ్ రామచంద్ర పాల్గొని 15 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలం నేపథ్యంలో సహాయం అందించడం ద్వారా సమాజంలో సానుభూతి పెంపొందించాలని ఫోరమ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోట్ల వాసుదేవ్



రంగారెడ్డి,నవంబర్13 అక్షరవేదం
తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్బీనగర్ నియోజక ంవర్గంలోని హస్తినాపురం డివిజన్ కి చెందిన కోట్ల వాసుదేవ్ ని నియమించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్నకి కోట్ల వాసుదేవ్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఓదెలు, ప్రధాన కార్యదర్శి ఒట్టే జానయ్య, సంగం సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను ఇచ్చిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని సంస్థాగత దిశగా బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అలాగే అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీని విస్తరించి, బీసీ వర్గాలను రాజకీయంగా చైతన్యపరచే దిశగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# స్వచ్ఛతలో సింగరేణికి ఉత్తమ అవార్డు

**-సింగరేణి సంస్థకు స్వచ్ఛత స్పెషల్ 5.0లో జాతీయస్థాయి ఉత్తమ అవార్డు**
**-కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి నుండి అవార్డును స్వీకరించిన సీఎండీ ఎన్. బలరామ్**



అక్షర వేదం /గోదావరిఖని: నవంబర్ 13
కేంద్ర బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో కోల్ ఇండియా కంపెనీలు, సింగరేణి ఇతర గనులు సంస్థలలో నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమంలో సింగరేణి సంస్థ జాతీయ స్థాయిలో అత్యుత్తమ కంపెనీగా ఎంపికైంది. గురువారం ఢిల్లీలో జరిగిన బహుమతి ప్రదానోత్సవం వేడుకలలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి సంస్థకు లభించిన అత్యుత్తమ స్వచ్ఛత కంపెనీ అవార్డును సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ కు అందజేశారు. దీనిపై సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ సింగరేణి సంస్థలో స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను విజయవంతం చేసిన ఉద్యోగులను, అధికారులను అభినందించారు. సింగరేణి సంస్థ బొగ్గు, విద్యుత్ గ్రీన్ ఎనర్జీ వంటి ఉత్పత్తిలోనే కాదు పచ్చదనం, పరిశుభ్రతలో కూడా మంచి పేరు తీసుకురావడం సంతోషకరమన్నారు.గత నెల గాంధీ జయంతి నుండి 30రోజుల పాటు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల ప్రాంతాలలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను నిర్వహించారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో కార్యాలయాలను, ప్రాంగణాలను పరిశుభ్రపరచడం, అవసరం లేని ఫైళ్లను గుర్తించి వాటిని తొలగించడం వంటి పనులు చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా మొత్తం 355 ప్రదేశాలలో 765583 చదరపు అడుగుల విస్తీర్ణంలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే వివిధ శాఖల్లో సంవత్సరాల తరబడి నిరుపయోగంగా పడి ఉన్న ఫైళ్లను కూడా తొలగించారు. 1,70,000 ఫైళ్లను తనిఖీ చేసి వీటినుంచి పూర్తిగా నిరుపయోగమని భావించిన 56,200 ఫైళ్లను సంబంధిత కార్యాలయాలు గనుల నుంచి తొలగించారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా కంపెనీలతోపాటు ఇతర కంపెనీలు కలిసి 14 సంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టగా సింగరేణి సంస్థ అన్నింటినీ మించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా గోదావరి హారతి

**ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో కన్నుల పండువగా గోదావరికి మహా హారతి.**




అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్13
గోదావరిఖని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలో గోదావరి నదీమతల్లికి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా పరమశివుని అభిషేకం నది పూజా కార్యక్రమాల అనంతరం గోదావరి తల్లిని పులకరింపచేసేలా కూచిపూడి భరతనాట్య నృత్యాలతో.. వైవిధ్యభరితంగా వివిధ రకాల హారతులను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వందలాదిమంది భక్తులతో మహా హారతి కార్యక్రమం కన్నుల పండువ గా జరిగింది. ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ.. గోదావరి సామాజిక ఆధ్యాత్మిక, ఆర్థిక ప్రగతికి తోడ్పాటు నందించడంతోపాటు పూర్వం విద్యాలయాలతో వైబావోపేతంగా విలసిల్లిన ప్రాంతమని నదీ తీరాలు ఋషులు మహర్షులు తపస్సు నాచరించిన ప్రాంతామని, తపస్సు నాచరించిన సీతారామచంద్రుల వారు వనవాస సమయంలో సీతా లక్ష్మణ సమేతంగా ఈ ప్రాంతంలో పర్యటించిన పుణ్యభూమి అన్నారు. నది తీర ప్రాంతంలోని ప్రాచీన దేవలయాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని సత్సంకల్పంతో గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని తెలంగాణలో 2012లో ప్రారంభించి ఇప్పటివరకు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని సకల జీవకోటికి జీవనాధారమైన నదీ జలాలను కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన అన్నారు.డాక్టర్ లక్ష్మీ వాణి గారు మాట్లాడుతూ... ఈ విధమైన ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా హిందువులందరినీ ఏకీకృతం చేయవచ్చునని హిందువుల ఐక్యత దేశ రక్షణకు అత్యంత అవసరమని ఇలాంటి వేదికల ద్వారా అందరం ఒకచోట కలవడం సంఘటితశక్తిని ప్రతిబింబ చేస్తుందని దీనికి పాటు పడుతున్న అనేకమంది మహానుభావులలో క్యాతం వెంకటరమణ ఒకరు అని 14 సంవత్సరాలుగా గోదావరి హారతి పేరు మీద కృషి సల్పుతున్న క్యాతం వెంకటరమణ అభినందనీయుడని అన్నారు. శివాలయం ప్రధాన అర్చకులు వోజ్జల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ.. సనాతన హిందూ ధర్మాన్ని పటిష్టం చేయుటకు గోదావరి హారతి దోహదం చేస్తుందని పూర్వకాలంలో నదీమ తల్లుల హారతుల పద్ధతి వేద కాలం నుండి కొనసాగుతూ వస్తుందని 2012 నుండి తిరిగి పునరుద్ధరించడం అభినందన నియమని అన్నారు లోక కళ్యాణార్థం నిర్వహించే ఇలాంటి ధార్మిక కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియచేశారు. కార్తీక మాసంలో నదిలో దీపారాధన చేయడం వలన సకల అరిష్టాలు తొలగిపోతాయని అన్నారు. అనంతరం వేద పండిత బ్రాహ్మణోత్తముల వేదమంత్రోచ్ఛరణలచే భక్తుల కరతాల ధ్వనుల మధ్య నది మా తల్లికి కుంభహారతి నక్షత్ర హారతి కర్పూర హారతి ధూప హారతి ఇవ్వటం జరిగింది. కూచిపూడి నృత్య కళాకారిణి ఉజ్వల శిష్య బృందం సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. చార్టెడ్ అకౌంటెంట్ సత్యనారాయణ గౌడ్, మోతిపాటి ఆనంద్, డాక్టర్ లక్ష్మీవాని, డాక్టర్ డాక్టర్ రమ్య చిరంజీవి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకాగా హారతి ఉత్సవ సమితి ప్రతినిధులు తాటిపల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గందెశ్రీ భవాని వీరేశం, గుండా మంజుల, అంశాల వీరేశం, తనుకు మంజుల, నగునూరి అంజలి, గుండా రమేష్, శైలజ, మంగళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం చాప పిల్లల పంపిణీ చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**నాసిరకం చాప పిల్లలతో మత్స్యకారులకు నష్టం...**
**ముత్యాలమ్మ చెరువులో చనిపోయిన చాప పిల్లలు**
**కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సొసైటీ చైర్మన్ మెరుగు రామలింగయ్య**





నిడమనూరు, నవంబర్13 అక్షరవేదం
నిడమనూరు మండలం బంటువారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని (యర్రబెల్లి) ముత్యాలమ్మ చెరువు, కోతకుంట, ఉంగురోని కుంట చెరువుల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన చాప పిల్లలు నాసిరకంగా ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మత్స్యకారుల సొసైటీ చైర్మన్ మెరుగు రామలింగయ్య మాట్లాడుతూ ం "ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఉచిత చాప పిల్లల పథకం సరైన రీతిలో అమలుకావడం లేదు. కాంట్రాక్టర్ సరైన నాణ్యమైన సీడ్ అందించకపోవడంతో ఈ నెలలో పంపిణీ చేసిన 96,000 చాప పిల్లలు మూడు రోజులకే చనిపోయాయి. నీటిమీద తేలుతున్న చాప పిల్లల దృశ్యం చూడగానే మత్స్యకారుల మనసులు ముక్కలయ్యాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తక్షణమే నాణ్యమైన చాప పిల్లలను పంపిణీ చేయాలని, అలాగే నాసిరకం సీడ్ పంపిణీ చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను రామలింగయ్య డిమాండ్ చేశారు.